| | |
|---|---|
| **Date:** 25.6.2021 | **Publication:** Andhra Prabha |
| **Page no.:** 8 | **Edition:** Hyderabad |
| **Headline:** Bajaj Allianz General Insurance distributes ambulances under its Saving Lives initiative | |

# బజాజ్ అలియాన్జ్ అంబులెన్సుల పంపిణీ



**పుణె** : జానకిదేవి బజాజ్ గ్రామ్ వికాస్ సంస్థ సహకారంతో బుధవారం 17 నగరాలలో 17 ఆధునిక లైఫ్ సపోర్ట్ అంబులెన్స్‌లను పంపిణీ చేసినట్టు బజాజ్ అలియాన్జ్ జనరల్ ఇన్సూరెన్స్ ప్రకటించింది. కంపెనీ యొక్క సేవింగ్ లైవ్స్ ప్రేరణగా కొవిడ్ సెకండ్ వేవ్ ఉధృతి ప్రభావానికి ప్రతిస్పందనగా అంబులెన్సులు పంపిణీ చేశామని బజాజ్ అలియాన్జ్ వెల్లడించింది. కొవిడ్ సెకండ్ వేవ్ ఆరోగ్య సంరక్షణ సదుపాయాలలో కొరతకు దారితీసింది. ఈ అంబులెన్స్‌ల్లో రోగిని హాస్పిటల్ వరకు చేర్చే సమయంలో వైద్యం అందించేందుకు వీలుగా వైద్య ఉపకరణాలు, సాధనాలు ఉంటాయి. పుణె, ముంబై, నాగ్‌పూర్, ఢిల్లీ, పాట్నా, జమ్ము, లక్నో, ఇండోర్, బెంగళూరు, హైదరాబాద్, చెన్నై, కలకత్తా, అహ్మదాబాద్, చండీగడ్, గౌహతి, కొచ్చి, భువనేశ్వర్‌లలో ఈ అంబులెన్స్‌లు అందుబాటులో ఉంటాయి. ఆయా నగరాల్లో బజాజ్ అలియాన్జ్ ఎంపిక చేసిన హాస్పిటల్స్ ఈ అంబులెన్సులను నిర్వహిస్తాయి. అంబులెన్సుల పంపిణీ సందర్భంగా బజాజ్ అలియాన్జ్ జనరల్ ఇన్సూరెన్స్ ఎండీ, సీఈవో తపన్ సింఘాల్ స్పందిస్తూ.. కొవిడ్‌పై పోరాటం కొనసాగుతుందన్నారు.